క్లుప్తంగా

రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలి..



పతివాడ గ్రామంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న పతివాడ అప్పలనాయుడు, తదితరులు

ప్రచార పర్వం

రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు కోరారు. మండలంలోని పతివా, ఎరుకొండ గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాటకు కట్టుబడిన నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కూటం అభ్యర్థి లోకం మాధవి, ఆమె భర్త లోకం ప్రసాద్ పేద ప్రజల భూములును కారుచౌకగా కొట్టేసి మోసం చేశారని ఆరోపించారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. ప్రచారంలో నాయకులు పి. నారాయణరావు, పతివాడ సూరిబాబు, పతివాడ సత్యం, బర్రి అప్పలస్వామి, వెంపడాపు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

– పూసపాటిరేగ

వైఎస్సార్‌సీపీని ఆదరించండి...



గోవిందపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బద్దుకొండ ప్రదీప్‌నాయుడు, తదితరులు

వైఎస్సార్‌సీపీని ఆదరించి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని వైఎస్సార్‌సీపీ నాయికుడు బద్దుకొండ ప్రదీప్‌నాయుడు అన్నారు. మండలంలోని గోవిందపురంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ విజయమే లక్ష్యంగా యువత, ఉద్యోగులు, మహిళలు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే నెల్లిమర్ల నియోజకవర్గంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జోరుగా జరిగాయన్నారు. అభివృద్ధి కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీని మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు, ప్రజాప్రతినిధులు మహంతి శ్రీనివాసరావు, మహంతి జనార్ధనరావు, డి. సునీత, పి. శివరాజ్యలక్ష్మి, పట్టెపు శ్రీనివాసరావు, డి.ఈశ్వరరావు, జనపాల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

– పూసపాటిరేగ

అభ్యర్థులకు మద్దతుగా..



రెడ్డికంచేరు పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కుమారుడు బద్దుకొండ ప్రదీప్‌నాయుడు

వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బద్దుకొండ అప్పలనాయుడు, ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్‌కి మద్దతుగా వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కుమారుడు బద్దుకొండ ప్రదీప్‌నాయుడు రెడ్డికంచేరు, గాబువానిపాలెం, పిన్నింటిపాలెం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. అలాగే వైఎస్సార్‌సీపీ నాయకులు బైరెడ్డి ప్రభాకరరెడ్డి, యర్రప్పలనారాయణ, రాజు, పడాల భానుప్రకాష్, పడాల శ్రీనివాసరావు, సుందర హరీష్, కిలారి వెంకటరమణ, బైరెడ్డి రమణ, శీరపు గురునాథ్‌రెడ్డిలు.. బైరెడ్డిపాలెం, రాజాపులోవ, భోగాపురం పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే కుమారుడు వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు.

– భోగాపురం

కోలగట్లను గెలిపిద్దాం..




ముడిదాంలో ప్రచారం నిర్వహిస్తున్న డాక్టర్ కోలగట్ల సంధ్య, డాక్టర్ నాగభిషేక్, తదితరులు

నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామిని గెలిపించి, జగనన్నను ముఖ్యమంత్రిని చేద్దామని కోలగట్ల వీరభద్రస్వామి కుమార్తె, అల్లుడు డాక్టర్ సంధ్య, డాక్టర్ నాగభిషేక్‌లు అన్నారు. విజయనగరం మండలం ముడిదాం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చిట్టి సన్యాసప్పుడు, అలమండ అప్పలరాజు, భాస్కరరాజు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

– విజయనగరం రూరల్

సొంతింటి సంతోషం

- ప్రతి పేద కుటుంబానికి.. ఓ ఇల్లు
- ఊరూరా వెలసిన వైఎస్సార్ జగనన్న కాలనీలు
- అద్దె కష్టాలకు చెల్లుచీటీ
- ఇల్లే మా ఆస్తి అంటున్న లబ్ధిదారులు



పేదల కోసం పెద్ద ఊరు

చిత్రంలో కనుచూపు మేర ఇళ్ల నిర్మాణాలతో కనిపించేది విజయనగరానికి సమీపంలో గుంకలాం వద్ద ఉన్న వైఎస్సార్ జగనన్న కాలనీ. రాష్ట్రంలోనే పేదల కోసం నిర్మితమవుతున్న పెద్ద ఊరు ఇది. 397 ఎకరాల్లో ప్రభుత్వం లే అవుట్ వేసి పట్టణంలో ఇల్లులేని 10,360 మందికి స్థలాలు కేటాయించింది. లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం కోసం రూ.1.80 లక్షలతో పాటు రాయితీపై నిర్మాణ సామగ్రి సమకూర్చుతోంది. దశలవారీగా మౌలిక సదుపాయాలు కల్పిస్తోంది. ఇక్కడ సుమారు వెయ్యికి పైగా ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. గృహప్రవేశాలు కూడా జరిగాయి. మరో 9వేల ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా సాగుతున్నాయి. జాతీయ రహదారికి చేరువలో, వివిధ ఉన్నత విద్యాలయాలకు అందుబాటులో, సువిశాలమైన విస్తీర్ణంలో పేదల కోసం ఏర్పాటవుతున్న ఊరు జిల్లాతో పాటు రాష్ట్ర ప్రజలందరినీ ఆకర్షిస్తోంది. పేదల బాగుకోసం పనిచేస్తున్న ప్రభుత్వంపై ప్రశంసల వర్షం కురుస్తోంది.

విజయనగరం రూరల్: కూడు, గూడు, గుడ్డ.. ఇవి ప్రతీ ఒక్కరి కనీస అవసరాలు. వీటిని ప్రతీ ఒక్కరు కలిగి ఉండాలి. ప్రభుత్వం ఆ దిశగా బడ్జెట్ కేటాయింపులు చేయాలన్నది ఆర్థిక వేత్తల సూచన. దీనిని జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం తూచా తప్పకుండా అమలుచేస్తోంది. ఏళ్ల తరబడి సొంతిల్లు లేక ఇబ్బందులు పడుతున్న పేదలకు పక్కా ఇంటి భాగ్యం కల్పించేందుకు 'పేదలందరికీ ఇల్లు' పథకాన్ని ఆచరణలోకి తెచ్చింది. ఊరూరా విశాలమైన రోడ్లు, సదుపాయాలతో పక్కా లే అవుట్లు వేసింది. పేదలకు స్థలాలు కేటాయించింది. ఒక్కో ఇంటి నిర్మాణం కోసం రూ.1.80 లక్షల ఆర్థిక సాయం అందిస్తోంది. నిర్మాణ సామగ్రిని రాయితీపై సమకూర్చుతోంది. బ్యాంకుల నుంచి అదనంగా రూ.35వేలు రుణం ఇప్పిస్తోంది. ప్రభుత్వ చర్యలతో జిల్లాలో పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణాలు సాగుతున్నాయి. కొత్త ఊళ్లు వెలస్తున్నాయి. పేదల కోసం ప్రభుత్వం కృషికి నిలువెత్తు సాక్ష్యంగా కనిపిస్తున్నాయి.

సొంతింటి కల నెరవేరింది..



నా పేరు పిట్టా కొండమ్మ. మాది సారిక గ్రామం. మాకు ఎలాంటి ఆస్తిపాస్తులు లేవు. సొంతిల్లు కూడా ఉండేది కాదు. స్థలం కొనుగోలు చేసి ఇల్లు కట్టుకోవాలంటే తాహతకు మించినది. భర్త చనిపోయినా కూలీనాలీ చేసుకుంటూ ముగ్గురు ఆడపిల్లలను పెంచిపెద్దచేశాను. గ్రామంలో వేసిన జగనన్న కాలనీలో స్థలం కేటాయించారు. ప్రభుత్వం ఇచ్చిన ఆర్థిక సాయంతో ఇల్లు నిర్మించుకున్నాను. ఇన్నాళ్లకు మాకూ ఒక సొంత గూడు కలగడం ఆనందంగా ఉంది. జగన్‌మోహన్‌రెడ్డి, అధికారుల మేలును మరచిపోలేను.

పక్కా ప్రణాళికతో..

జిల్లా వ్యాప్తంగా ప్రణాళికా బద్ధంగా ప్రభుత్వం వైఎస్సార్ జగనన్న కాలనీలకు భూములు సేకరించింది. రూపాయి ఖర్చులేకుండా స్థలాలను పేదల పేరున రిజిస్ట్రేషన్ చేసింది. రూ.లక్షల ఆస్తిని పక్కా హక్కులతో అందించింది. జిల్లాలోని 78,429 మందికి ఇల్లు మంజూరయ్యాయి. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తమకు ఇచ్చిన హామీ మేరకు ఇంటి స్థలంతో పాటు ఇంటిని మంజూరు చేయడంతో మా కలల సౌధం నిర్మించుకున్నామని లబ్ధిదారులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.



పేదల కోసం అందమైన కాలనీ

చిత్రంలో అందంగా ముస్తాబవుతున్నది విజయనగరంలోని సారిక జగనన్న కాలనీ. 150 ఎకరాల విస్తీర్ణంలో వేసిన లే అవుట్‌లో 3,403 మంది పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించారు. ఇందులో చాలా నిర్మాణాలు పూర్తయ్యాయి. మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయి. పేదల కోసం ప్రత్యేకంగా ఓ కాలనీని ఏర్పాటుచేసి, లక్షల రూపాయల ఆస్తిని అప్పగించడంతో పేదలు సంతోషపడుతున్నారు.



మలిచర్లలో జగనన్న కాలనీ



గొల్లలపేట జగనన్న కాలనీ



కోరుకొండలో జగనన్న కాలనీ

ఆనందంగా ఉంది

జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.1.80లక్షలు మంజూరు చేశారు. ఇల్లు నిర్మించుకున్నాం. మాకు సొంతిల్లుందని చెప్పుకోవడం గర్వంగా ఉంది.

– కొర్నాన మహాలక్ష్మి, గొల్లలపేట, విజయనగరం

ఇల్లే మా ఆస్తి



ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మాలాంటి పేదలకు మంజూరు చేసిన ఇల్లే ఆ ఆస్తి. ఇన్నేళ్లలో ఏ ప్రభుత్వం చేయని విధంగా మాకు రూ.లక్షల విలువ చేసే స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో ఇంటిని నిర్మించుకున్నాం. ఇంటిపై సర్వహక్కులు కలిగేలా రిజిస్ట్రేషన్ సైతం చేసి అందించారు. జగన్‌మోహన్‌రెడ్డి మా పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు.

– మండపాక మహాలక్ష్మి, లబ్ధిదారు, గుంకలాం జగనన్న కాలనీ

జగనన్నకు జై కొడుతున్న ప్రజానీకం..

- వైఎస్సార్‌సీపీ నాయకుల ప్రచారానికి పెరుగుతున్న మద్దతు
- ఉత్సాహంగా ఎన్నికల ప్రచారం



లెంకవీధిలో ఓటును అభ్యర్థిస్తున్న కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: ప్రతి నెలా ఇంటి వద్దే పింఛన్ అందిస్తున్న వైఎస్సార్‌సీపీకే మా ఓటు అంటున్న వృద్ధులు.. అమ్మఒడి, రుణమాఫీ వంటి పథకాలు నేరుగా అందిస్తున్న జగనన్నకే మద్దతిస్తామంటూ మహిళలు.. ఆసరా, చేయూత వంటి పథకాల ద్వారా లబ్ధి పొందామంటూ చేతివృత్తిదారులు.. విద్యా దీవెన, వసతి దీవెన అందిస్తున్న జగన్ మామయ్యకే మా ఓటు అంటూ యువకులు.... నగరాన్ని ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పథంలో నడిపించిన స్వామి అన్నయ్యకే మా ఓటు అంటూ నగరవాసులు.... ఇలా అన్ని వర్గాల ప్రజలు వైఎస్సార్‌సీపీకే మద్దతు తెలుపుతున్నారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపిస్తామని బాహాటంగా చెబుతున్నారు. వైఎస్సార్‌సీపీ నాయకుల ప్రచారానికి మద్దతు పలుకుతూ తమ సంఘీభావం తెలియజేస్తున్నారు. నగరంలోని 8వ డివిజన్ లెంక వీధి, లక్కపందిరి వీధి, ఆనందపేట, దక్షిణ గట్టు, ఆనంద్ ఎన్‌క్లేవ్, తదితర ప్రాంతాలతో పాటు సాయంత్రం బాలాజీనగర్ ముచ్చువాని చెరువు గట్టు, బాలాజీ టెక్స్‌టైల్ మార్కెట్ ప్రాంతాల్లో బుధవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి కోలగట్ల వీరభద్రస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికులు ఆయనకు పూలమాలలతో స్వాగతం పలికారు. అడుగడుగునా మహిళలు విజయ తిలకాలు దిద్దారు. ఈ సందర్భంగా కోలగట్ల మాట్లాడుతూ, తనకు మరోసారి అవకాశం కల్పిస్తే నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమ పాలన సాగుతోందని చెప్పారు. ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు తన పదవీకాలంలో ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కి ప్రజలను మోసగించాడని ఆరోపించారు. డివిజన్ ఇన్‌చార్జ్ ఆడారి నగేష్ మాట్లాడుతూ.. అన్నా అంటే పలికే వ్యక్తి వీరభద్రస్వామి అని కొనియాడారు. కరోనా సమయంలో ప్రజలకు అవసరమైన అన్ని సహాయ, సహకారాలు అందించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, చిల్లా పుష్ప, పల్లి సన్యాసిరావు, చిట్టెళ్ల రాంబాబు, ముళ్ళు త్రినాథ్, కేవీఎస్ఎన్ మూర్తి, నాగరాజు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆదరించండి.. నిర్వాసితులకు అండగా నిలబడతా...

- బడ్డుకొండ అప్పలనాయుడు



సారిపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, తదితరులు

నెల్లిమర్ల రూరల్: ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని బడ్డుకొండ అప్పలనాయుడు కోరారు. తారకరామ తీర్థసాగర్ ప్రాజెక్ట్ ముంపు గ్రామమైన సారిపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబులకు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సభలో బడ్డుకొండ అప్పలనాయుడు మాట్లాడుతూ.. తారకరామ తీర్థసాగర్ ప్రాజెక్ట్ నిర్వాసితుల సమస్యలపై గతంలో గ్రామ పెద్దలతో కలిసి నేరుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని కలిశామని గుర్తు చేశారు. సీఎం జగనన్న దృష్టిలో నిర్వాసితుల సమస్య ఉందని తెలిపారు. మంత్రి బొత్స సత్యనారాయణ, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఇతర ప్రజాప్రతినిధుల చొరవతో త్వరలోనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గతంలో గ్రామం నుంచి మంచి మెజారిటీ అందించారని, ఇప్పుడు కూడా అదే స్థాయిలో మెజార్టీ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములనాయుడు, మండలాధ్యక్షుడు చనమళ్ల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, నాయకులు రేగాన శ్రీనివాసరావు, రాయి విభీషణరావు, గురునాథరావు, నడిపేన ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతో నీతివంతమైన పాలన

విజయనగరం రూరల్: ప్రజలకు పారదర్శకంగా, నీతివంతమైన పాలన అందించిన నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని, మరోసారి ఆయన్ను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాల్సిన బాధ్యత మనందిరిపై ఉందని విజయనగరం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. విజయనగరం మండలంలోని కోరుకొండలో బుధవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరఫున పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బెల్లాన చంద్రశేఖర్‌కు, అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మామిడి అప్పలనాయుడు, పార్టీ సీనియర్ నాయకులు శివాజీ, భాస్కరరాజు, పలు గ్రామాల సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

నేడు విజయనగరంలో భారీ ర్యాలీ

విజయనగరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బలపర్చిన విజయనగరం నియోజకవర్గ అభ్యర్థి కోలగట్ల వీరభద్రస్వామికి మద్దతుగా గురువారం సాయంత్రం నగరంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు, కార్పొరేషన్ ఫ్లోర్‌లీడర్ శెట్టివీరవెంకట రాజేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్యక్రమ వివరాలు తెలిపారు. గురువారం సాయంత్రం 4 గంటలకు సీఎంఆర్ జంక్షన్ నుంచి నిర్వహించనున్న భారీ ర్యాలీలో వైఎస్సార్‌సీపీ నాయకులు, యువజన, విద్యార్థి విభాగాలు, కోలగట్ల అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొంటారని చెప్పారు. కోట వద్ద జరగనున్న ముగింపు సభలో కోలగట్ల వీరభద్రస్వామి ప్రసంగిస్తారని తెలిపారు. సీనియర్ కార్పొరేటర్ కేదారిశెట్టి సీతారామమూర్తి మాట్లాడుతూ.. నగర అభివృద్ధికి కృషి చేసిన కోలగట్ల వీరభద్రస్వామికి మద్దతుగా నిర్వహించిన భారీ ర్యాలీలో ప్రతిఒక్కరూ పాల్గొనాలని కోరారు. సమావేశంలో కార్పొరేటర్ కంటుభుక్త తవిటిరాజు, జోనల్ ఇన్‌చార్జ్‌లు మారం బాలబ్రహ్మారెడ్డి, బొద్దాన అప్పారావు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ ద్వారా సేవా కార్యక్రమాలు

విజయనగరం ఫోర్ట్: రెడ్‌క్రాస్ ద్వారా సేవా కార్యక్రమాలు నిరంతరం చేపడుతున్నట్లు రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ ప్రసాదరావు తెలిపారు. ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవం పురస్కరించుకుని రెడ్‌క్రాస్ వ్యవస్థాపకులైన జీన్ హెన్రీ డ్యునాంట్ చిత్రపటానికి బుధవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ, రెడ్‌క్రాస్ ద్వారా నేత్ర, రక్తదాన కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. అంతకుముందు పేదలకు టార్పాలిన్లు, భోజనాలు అందజేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి కె.సత్యం, కార్యదర్శి టి. రామారావు, కోశాధికారి టి. రామారావు, డాక్టర్ సీహెచ్‌పీ వేణుగోపాలరెడ్డి పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే ప్రజా సంక్షేమం..

- ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు



జొన్నాడ ప్రచారంలో ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

డెంకాడ: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే ప్రజా సంక్షేమం జరుగుతుందని నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని ఆకులపేట, జొన్నాడ పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడ్డుకొండ మాట్లాడుతూ, దేశంలో ఏ రాష్ట్రంలో నేనన్ని సంక్షేమ పథకాలు ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేసిన ఘనత సీఎం జగనన్నకే దక్కుతుందని చెప్పారు. ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదన్న ఉద్దేశంతో నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు డబ్బులు జమ చేశారన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, డ్వాక్రా సంఘాలకు రుణమాఫీ చేసిన ఘనత వైఎస్సార్‌సీపీకే దక్కుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ నెల్లిమర్ల ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, విజయనగరం ఎంపీ అభ్యర్థిగా బెల్లాన చంద్రశేఖర్‌ను జగన్ మోహన్‌రెడ్డి నిలిపారని.. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమాల్లో ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, వైఎస్సార్‌సీపీ ఐటీ విభాగం ఇన్‌చార్జ్ బడ్డుకొండ మణిదీప్, వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మునాయుడు, సర్పంచ్‌లు కోరాడ రమణి, సువ్వాడ రమేష్, ఎంపీటీసీ సభ్యురాలు త్రిపురగిరి దేవి, వైఎస్సార్‌సీపీ నాయకులు కోరాడ కోటినాయుడు, త్రిపురగిరి మురళి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, జలు పాల్గొన్నారు.

మంచి చేశాం... మద్దతు పలకండి...



మొయిదలో జరిగిన ఎన్నికల ప్రచారంలో మహిళలతో ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు, తదితరులు

- ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు

నెల్లిమర్ల రూరల్: మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నెరవేర్చారని.. అటువంటి పేదల ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవడం కోసం ఫ్యాన్ గుర్తుపై ఓటెయ్యాలని ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు కోరారు. మండలంలోని మొయిదలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి చూపించిన సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఒక వైపు.. గతంలో 600కు పైగా హామీలిచ్చి అమలు చేయకుండా మోసం చేసిన చంద్రబాబు ఒక వైపు ఎన్నికల బరిలో ఉన్నారన్నారు. ప్రజలు ఆలోచించి మంచి వైపు నిలబడాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు పెనుమత్స సంతోష్‌బాబు, సర్పంచ్ అట్టాడ కృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

సర్కార్ సేవలకు సొంత భవనాలు

- ఐదేళ్లలో పెరిగిన ప్రభుత్వ ఆస్తులు
- ఆనందం వ్యక్తం చేస్తున్న ప్రజలు



పూసపాటిరేగ సచివాలయ భవనం

పూసపాటిరేగ: గ్రామాల్లో ప్రభుత్వ భవన నిర్మాణాలు చాలావరకు పూర్తయ్యాయి. వివిధ ప్రభుత్వ శాఖలకు కోట్ల రూపాయల విలువైన సొంత భవనాలు సమకూరాయి. వివిధ గ్రాంట్లు మంజూరు కావడంతో పలు రకాల సేవలకు పక్కా భవనాలు నిర్మితమవుతుండగా ప్రభుత్వానికి కోట్ల రూపాయల విలువైన భవనాలు సమకూరుతున్నాయి. నెల్లిమర్ల నియోజకవర్గంలో ఉపాధిహామీ నిధులు సుమారు 120 కోట్ల రూపాయలతో 70 సచివాలయ భవనాలు, 64 రైతుభరోసా కేంద్రాలు, 70 వెల్‌నెస్ కేంద్రాలను నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇందులో చాలావరకు భవనాలు పూర్తి కావడంతో ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు వాటిని ప్రారంభించారు. సచివాలయ భవనాలు, ఆర్‌బీకేలు, వెల్‌నెస్ కేంద్రాలు పూర్తికావడంతో సొంత గ్రామాల్లోనే ప్రజలకు సేవలు అందుతున్నాయి. 2019కి ముందు ప్రజలు ప్రభుత్వ సేవల కోసం మండల కేంద్రాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది . వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు సొంతూళ్లలోనే అన్నిరకాలు ప్రభుత్వ సేవలు అందుతున్నాయి. ఒక్కో సచివాలయానికి రూ. 40 లక్షల నుంచి 43.60 లక్షల రూపాయల వరకు, ఆర్‌బీకే భవనానికి రూ. 21.50 లక్షలు, వెల్‌నెస్ భవనానికి రూ. 18.50 లక్షలు చొప్పున వెచ్చించారు.



సీహెచ్ అగ్రహారం వెల్‌నెస్ కేంద్రం

సొంత గ్రామంలోనే సేవలు..

గతంలో ఏ సేవలు కావాలన్నా మండల కేంద్రానికి వెళ్లాల్సిన పరిస్థితి. 2019లో అధికారంలోకి వచ్చిన సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, వెల్‌నెస్ కేంద్రాలను సొంత గ్రామాలలో ఏర్పాటు చేయడంతో మెరుగైన సేవలు అందుతున్నాయి. ఎన్నో ఏళ్లుగా ఉన్న ఇబ్బందులకు చెక్‌పెట్టి సీఎం జగన్ మోహన్‌రెడ్డి మంచి పరిపాలన వ్యవస్థ తీసుకువచ్చారు.

కోరాడ వెంకటరావు, పూసపాటిరేగ